www.prajasakti.com
ప్రజాశక్తి
సోమవారం 18 సెప్టెంబర్ 2023
5
చిత్తూరు



18న గ్రీవెన్స్ రద్దు: కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఈనెల 18న వినాయక చవితిని పురస్కరించుకొని ప్రభుత్వ సెలవు దినం కావున జిల్లా కేంద్రంలో జరుగే స్పందన కార్యక్రమాన్ని రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఎస్. షన్మోహన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని గమనించి దూరప్రాంతాల నుండి అర్జీదారులు జిల్లా కేంద్రానికి రావద్దని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

ముస్తాబైన తిరుమల క్షేత్రం

- 18న పట్టువస్త్రాలు సమర్పించనున్న సిఎం
- బ్రహ్మోత్సవాలకు టిటిడి భద్రతా ఏర్పాట్లు పూర్తి



ప్రజాశక్తి- తిరుపతి బ్యూరో
శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు తిరుమల క్షేత్రం ముస్తాబైంది. సెప్టెంబర్ 18 సోమవారం నుంచి 26వ తేదీ వరకు నిర్వహించేందుకు టీటీడీ భద్రత ఏర్పాట్లను పూర్తి చేసింది. ఇందులో భాగంగా శ్రీవారి సేనాధిపతి విష్వక్షేన స్వామికి విశేష సమర్పణ కావిస్తారు. అనంతరం తిరుచ్చిపై రాత్రి 7గంటలకు మాడవీధుల్లో ఊరేగిస్తారు. పడమర మాడ వీధిలోని నైరుతిమూలలో ఉన్న వసంత మండపానికి తీసుకొచ్చి శాస్త్రోక్త కార్యక్రమాల మధ్య పుట్టమన్నును సేకరిస్తారు. నవపాలికలలో భద్రపరుచుకుని ఊరేగింపు పూర్తయ్యాక ఆలయ యాగశాలకు వేంచేస్తారు. అక్కడ అర్చకస్వాములు ఆగమోక్తంగా కైంకర్యాలు నిర్వహించి అంకురార్పణ (బీజవాపం) కార్యక్రమం నిర్వహిస్తారు. దీంతో స్వామివారి బ్రహ్మోత్సవ వేడుకలు మొదలవుతాయి. సోమవారం సాయంత్రం 6.15 నుంచి 6.30 గంటల మధ్య మీన లగ్నంలో ధ్వజారోహణం జరుగుతుంది. రాత్రి పెద్దశేష వాహన సేవతో బ్రహ్మోత్సవాల వాహనసేవలు ప్రారంభంకానున్నాయి.

18న ధ్వజారోహణం

సెప్టెంబర్ 18న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రాష్ట్ర ప్రభుత్వం తరపున శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పిస్తారు. సాయంత్రం 6.15 నుండి 6.30 గంటల మధ్య మీన లగ్నంలో శాస్త్రోక్తంగా



ధ్వజారోహణం నిర్వహిస్తారు. బ్రహ్మోత్సవాలు ధ్వజారోహణంతో ప్రారంభమవుతాయి. శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్పస్వామివారి సమక్షంలో వేదగానాల మధ్య మంగళవాద్యాలు మోగుతుండగా అర్చకస్వాములు బంగారు ధ్వజస్తంభంపై గరుడధ్వజాన్ని ఎగురవేస్తారు. ఈ కార్యక్రమం ద్వారా సకల దేవతలను, అష్టదిక్పాలకులను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానిస్తారు. ఆ తరువాత రాత్రి 9 నుండి 11 గంటల వరకు పెద్దశేషవాహన సేవ జరుగుతుంది.

స్వామిసేవకు 52 మంది అర్చకులు

ఇకపోతే ఈ బ్రహ్మోత్సవాలకు కంకణ భట్టాచార్యులుగా గొల్లపల్లి కుటుంబానికి చెందిన రామకష్ణ దీక్షితులు వ్యవహరించనున్నారు. అంకురార్పణ నుంచి చక్రస్నానం వరకు వాహనసేవల్లో, యాగశాలలోని వైదిక కార్యక్రమాలు, ఇతర పూజల్లో ఆయన ప్రధాన పాత్ర పోషిస్తారు. ఉదయం, సాయంత్రం మడిని పాటిస్తూ నిత్యహోమాలు, ఇతర వైదిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఉత్సవాలు పూర్తయ్యే వరకు పొలిమేర దాటివెళ్లరు. మరోవైపు బ్రహ్మోత్సవాల్లో వాహనసేవలను ఆగమోక్తంగా నిర్వహిస్తామని శ్రీవారి ఆలయ ప్రధానఅర్చకులు వేణుగోపాల దీక్షితులు వెల్లడించారు. వాహనసేవలతో పాటు యాగశాల, గర్భాలయం వంటి ప్రాంతాల్లో కైంకర్యాల కోసం మొత్తం 52 మంది అర్చకులు ఉన్నారన్నారు. వీరితోపాటు వాహనసేవల్లో కొలువుదీరే ఉత్సవమూర్తులను అలంకరించేందుకు చెన్నై నుంచి ప్రత్యేకంగా మరో ఇద్దరు అలంకరణ భట్టాచార్యులు వచ్చారని తెలిపారు. లోకకల్యాణం కోసం స్వామి మాడవీధుల్లో విహరిస్తారని... అయితే వాహనసేవలపై నాణేలు విసరడం శాస్త్ర విరుద్ధమని భక్తులు అంతా ఈ విషయాన్ని గ్రహించాలని శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాల దీక్షితులు సూచించారు..

శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు

శాస్త్రోక్తంగా అంకురార్పణ



ప్రజాశక్తి- తిరుమల: తిరుమల శ్రీవారి ఆలయంలో సెప్టెంబరు 18 నుండి 26వ తేదీ వరకు జరుగనున్న శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు ఆదివారం సాయంత్రం శాస్త్రోక్తంగా అంకురార్పణ చేపట్టారు. ఇందులో భాగంగా శ్రీవారి తరపున సేనాధిపతి అయిన శ్రీవిష్వక్సేనులవారు ఆలయ నాలుగు మాడవీధుల్లో ఊరేగింపుగా వెళ్లి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పర్యవేక్షించారు. అనంతరం అంకురార్పణ కార్యక్రమాల్లో భాగంగా ఆలయంలోని యాగశాలలో భూమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి పుట్టమన్నులో నవధాన్యాలను నాటారు. వైఖానస ఆగమోక్తంగా అంకురార్పణ ఘట్టం నిర్వహించారు.

అంకురార్పణ క్రమం..

విత్తనాలు నాటేందుకు పాలికలు అనే మట్టి కుండలను వినియోగిస్తారు. యాగశాలలో ఈ మొత్తం కార్యక్రమం నిర్వహిస్తారు. అత్రి అనే మహర్షి తన 'సమూర్తార్చన అధికరణ' అనే గ్రంథంలో అంకురార్పణ క్రమాన్ని రచించాడు. అంకురార్పణ జరిగే రోజు మధ్యాహ్నం వేళ విత్తనాలను కొత్త పాత్రలో నీటిలో నానబెడతారు. అంకురార్పణ నిర్వహించే ప్రదేశాన్ని ఆవు పేడతో అలంకరిస్తారు. ఇక్కడ బ్రహ్మపీఠాన్ని ఏర్పాటుచేస్తారు. ఆ తరువాత మంట ద్వారా బ్రహ్మ, గరుడ, శేష, సుదర్శన, వక్రతుండ, సోమ, శంత, ఇంద్ర, ఇసాన, జయ అనే దేవతలను ఆహ్వానిస్తారు. ఆ తరువాత భూమాతను ప్రార్థిస్తూ పాలికలను మట్టితో నింపుతారు. చంద్రుడిని ప్రార్థిస్తూ అందులో విత్తనాలు చల్లి నీరు పోస్తారు. ఈపాలికలకు నూతన వస్త్రాన్ని అలంకరించి పుణ్యాహవచనం నిర్వహిస్తారు. అనంతరం సోమరాజ మంత్రం, వరుణ మంత్రం, విష్ణుసూక్తం పఠిస్తారు. ప్రతిరోజూ ఈ పాలికల్లో కొద్దిగా నీరు పోస్తారు. ఈకార్యక్రమం వేదమంత్రోచ్చారణ, మంగళవాయిద్యాల నడుమ సాగుతుంది. ఈ కార్యక్రమంలో టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర రెడ్డి, ఈవో ఎవి.ధర్మారెడ్డి, జెఈఓ వీరబ్రహ్మం, సివిఎస్వో నరసింహ కిషోర్, శ్రీవారి ఆలయ డెప్యూటీ ఈవో లోకనాథం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

శ్రీవారి దర్శనానికి మాజీ రాష్ట్రపతి

ప్రజాశక్తి- తిరుమల: భారత మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ శ్రీవారి దర్శనార్థం ఆదివారం మధ్యాహ్నం కుటుంబ సమేతంగా రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్నారు. ఆయనకు టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం రోడ్డుమార్గంలో తిరుమలకు చేరుకున్నారు. టిటిడి ఈవో ధర్మారెడ్డి ఆయనకు ఘనంగా స్వాగతం పలికి బస ఏర్పాట్లు చేశారు. సోమవారం ఉదయం దర్శన ఏర్పాట్లను చేసినట్లు ఆలయాధికారులు తెలిపారు.





'విశ్వకర్మ'కు ఘన నివాళి



విశ్వకర్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జెసి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 17న శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతిని జరుపుకోవడం ఆనవాయితీ అని జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆదివారం ఉదయం స్థానిక జిల్లా కలెక్టరేట్ స్పందన హాల్‌లో బీసీ సంక్షేమశాఖ చిత్తూరువారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన శ్రీవిరాట్ విశ్వకర్మ జయంతి వేడుకలలో జెసి పి.శ్రీనివాసులు, బిసి సంక్షేమ శాఖ అధికారి ఎస్ కె.రబ్బానీ బాషా పాల్గొని, విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 17 న శ్రీవిరాట్ విశ్వకర్మ జయంతిని జరుపుకుంటున్నామని తెలిపారు. లోకంలోని రకరకాల వత్తులకు ఆద్యుడైన శ్రీవిరాట్ విశ్వకర్మని తెలిపారు. విశ్వకర్మ వల్లే చేతివత్తులు అభివద్ధి చెందాయన్నారు. కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి బి.కులశేఖర్, జిల్లా బీసీ సంక్షేమశాఖ కార్యాలయలయం సూపరింటెండెంట్ జె.శ్రీనివాసులు, వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి వాసంతి, బిసి సంక్షేమ వసతి గహ సంక్షేమ అధికారులు రాజశేఖర్, కోటేశ్వరులు, కరుణ, జిల్లా బీసీ కార్పొరేషన్ చిత్తూరు కార్యాలయపు సిబ్బంది , కలెక్టర్ కార్యాలయం సిబ్బంది పాల్గొని విశ్వకర్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం



ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న స్టాఫ్‌నర్స్ రెడ్డమ్మ కరోనాతో మతి చెందారు. ఆమె జ్ఞాపకార్థం ప్రముఖ న్యాయవాది త్రిమూర్తి రెడ్డమ్మ ట్రస్ట్ ఏర్పాటు చేసి పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ మేరకు స్థానిక 34వ డివిజన్లో 25 లక్షల రూపాయలు ఖర్చు చేసి పేదలకు మినరల్ వాటర్ అందించేందుకు వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేశారు. ఆదివారం రెడ్డమ్మ ట్రస్ట్ ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను చిత్తూరు ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ విజయ ఆనందరెడ్డి, టిడిపి నాయకులు టిసి రాజన్‌లు ప్రారంభించారు. ఈసందర్భంగా త్రిమూర్తి చేస్తున్న సేవలను కొనియాడారు. కార్పొరేటర్లు, వన్నెకుల క్షత్రియ సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వినాయక ఉత్సవాలకు విరాళం



ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: వినాయక చవితి పండుగని పురస్కరించుకుని వినాయక ఉత్సవ కమిటీలకు గురజాల జగన్మోహన్ ఛారిటబుల్ ఫౌండేషన్ (జిజెయం) తరపున చైర్మన్ గురజాల జగన్ మోహన్ సూచనల మేరకు వారి తండ్రి గురజాల చెన్నకేశవ నాయుడు చిత్తూరు నియోజకవర్గ వ్యాప్తంగా రూ.5,25,000ల విరాళాలను ఆయా గ్రామాలు, నగరంలోని వార్డులకు అందించారు.

ప్రజా ఉద్యమాలను అణచి వేస్తే చరిత్ర హీనులవుతారు

రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు



రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: రాష్ట్ర ప్రభుత్వం గత నాలుగు సంవత్సరాలుగా ప్రజాసమస్యలపై పోరాడుతున్న ప్రజలు, నాయకులు పైన ఉక్కుపాదంతో ప్రజా ఉద్యమాలను అణచివేయడం దారుణమని, ఉద్యమాలను అణచివేసిన వారెవరు కూడా చరిత్రలో నిలవలేదని చరిత్రహీనులుగా నిలిచిపోయారని ఆదివారం చిత్తూరులోని ఓ ప్రైవేట్ హోటల్లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో ప్రజావ్యతిరేక విధానాలపై ప్రశ్నిస్తున్న ఏ ఒక్కరిని వదిలిపెట్టకుండా రకరకాల పద్ధతుల్లో రాష్ట్ర ప్రభుత్వం అణిచివేయడం దుర్మార్గమన్నారు. ప్రజలపై మోయలేని భారాలు వేస్తుంటే ప్రజలు ప్రశ్నించకుండా ఎలా ఉంటారని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఎవరు ప్రశ్నించకుండా ఉండాలంటే గతంలో ఇచ్చిన హామీలు ప్రజాసమస్యలను పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. అలా కాకుండా ప్రశ్నించే వారిని పోలీసులను ఉసిగొల్పి కేసులు పెట్టి భయపెట్టే ప్రయత్నాలు చేస్తే సూర్యకాంతిని ఎవరు అరిచేత్తో అడ్డుపెట్టలేరని అలాగే ఉద్యమాలను కూడా ఆపలేరని జగన్మోహన్ రెడ్డి గుర్తుపెట్టుకోవాలని హెచ్చరించారు. గతంలో ప్రజాఉద్యమాలను అణచిన ప్రభుత్వాలకు ప్రజలు తగిన బుద్ధి చెప్పారని, అలాంటి పరిస్థితి నేడు ఈ రాష్ట్ర ప్రభుత్వానికి పడుతుందని గుర్తు చేశారు. తప్పు చేస్తే ఎవరినైనా చట్టప్రకారం శిక్షించవచ్చు, అయితే ప్రతిపక్ష నాయకుడు, 14 సంవత్సరాల ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తిని అరెస్టు చేసిన తీరు దుర్మార్గమన్నారు. ఈ ఘటనలపై అందరూ కలిసి రావాలని సిపిఎం నిరంతరం ప్రత్యక్షంగా పోరాటాలకు కలిసి వస్తుందని తెలిపారు. చిత్తూరులో ప్రజాసమస్యలపై వేదికను పోలీసులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రౌండ్ టేబుల్ సమావేశానికి సిపిఐ జిల్లా కార్యదర్శి నాగరాజు అధ్యక్షత వహించగా మాజీ ఎమ్మెల్సీ తెలుగుదేశం నాయకులు దొరబాబు, జనసేన నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఎస్పి, రైతు సంఘం నాయకులు, మహిళా ప్రజాసంఘాల నాయకులు దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ప్రతి గడపకూ సంక్షేమ పథకాలు: డిప్యూటీ సిఎం

ప్రజాశక్తి- కార్వేటినగరం: జగనన్న ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను గ్రామ ప్రజలకు వివరిస్తూ, వారు చెప్పే సమస్యలు తెలుసుకుని తక్షణమే పరిష్కరించాలని డిప్యూటీ సిఎం కళత్తూరు నారాయణ స్వామి అధికారులను ఆదేశించారు. ఆదివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సిడికంద్రిగ, కోదండ రామపురం, దళితవాడ, ఒడ్డిఇండ్లు, టికెఎం.పేట ఇంటింటా తిరిగి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ప్రతి ఇంటికీ లక్ష నుండి 7లక్షల వరకు లబ్ధి పొందుతున్నారని వివరించారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి రాష్ట్రం ఎంతో అభివద్ధి చెందుతుందని అన్నారు. ఇల్లు లేని లబ్ధిదారులకు ఇంటి పట్టా ఇచ్చి ఇల్లు నిర్మాణాలు చేపట్టనున్నట్లు వివరించారు. సిడికంద్రిగలో డ్రైనేజీ కాలువలు నిర్మాణం చేపట్టాలని సర్పంచ్ మంగమ్మ మంత్రిని కోరారు. మంత్రి స్పందిస్తూ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఒకటైన గెలిచే జగన్మోహన్ రెడ్డి అని పేర్కొన్నారు. చంద్రబాబు పవన్ కళ్యాణ్ చేస్తున్న కుట్రలను ప్రజలు నమ్మడానికి సిద్ధంగా లేదన్నారు. 2024 లో మళ్లీ సీఎం గా జగన్మోహన్ రెడ్డి గెలుస్తారని తెలిపారు. ఈసందర్భంగా గ్రామపెద్ద లక్ష్మీపతిరెడ్డి మంత్రి నారాయణస్వామిని నాయకులను శాలువాలు కప్పి సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ లతబాలాజీ, మండల కన్వీనర్ శేఖర్‌రాజు, మండల కోఆప్షన్ మెంబర్ పట్నం ప్రభాకర్‌రెడ్డి, మండల జెసిఎస్ కన్వీనర్ పురంధర్, సింగిల్ విండో అధ్యక్షులు లోకనాథ్‌రెడ్డి, తూడ మాజీ ప్లానింగ్ అధికారి కష్ణారెడ్డి, సర్పంచులు మంగమ్మ, గోవిందయ్య, ధనంజయవర్మ, ఎంపీటీసీ నందిని, తదితరులు పాల్గొన్నారు.



డిప్యూటీ సీఎం నారాయణస్వామిని సన్మానిస్తున్న నాయకులు

పర్యావరణ హితమైన ఆధ్యాత్మికత శ్రేష్టం : ఎమ్మెల్యే



ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: పర్యావరణహితమైన ఆధ్యాత్మికత ఎంతో శ్రేష్టమైనదని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక విగ్రహాలను ఆదివారం సాయంత్రం నగర మేయర్ ఎస్.అముద, కమిషనర్ డాక్టర్ జె.అరుణలతో కలిసి పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆధ్యాత్మిక అంశాల్లో ప్రకతి సహజత్వానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. నగర ప్రజలు పర్యావరణహితంగా వినాయక చవితి వేడుకలను సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. వినాయక చవితి పర్వదినాన్ని నగరప్రజలు సంతోషంగా జరుపుకోవాలని మేయర్ ఆకాంక్షించారు. పర్యావరణ పరిరక్షణ చర్యల్లో భాగంగా నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో 500 మట్టి గణపతి విగ్రహాలను నగర ప్రజలకు అందించినట్లు కమిషనర్ డాక్టర్ జె.అరుణ చెప్పారు. నగర ప్రజలు మట్టి వినాయకులను పూజించాలని కోరారు. నగరపాలక సంస్థ తలపెట్టిన పర్యావరణ హితమైన మట్టి వినాయక విగ్రహాల పంపిణీకి స్థానిక ప్రజల నుంచి అనూహ్య స్పందన వచ్చిందని, పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చి మట్టి విగ్రహాలను తీసుకెళ్లారు.

పక్కాగా ఏర్పాట్లు...

వినాయక నిమజ్జనానికి సంబంధించి కట్టమంచి చెరువు వద్ద చేపట్టిన ఏర్పాట్లను నగర కమిషనర్ అరుణ శనివారం రాత్రి పరిశీలించారు. నిమజ్జనానికి సంబంధించి అన్ని ఏర్పాట్లు పక్కాగా ఉండాలన్నారు. ప్రధానంగా మెరుగైన లైటింగ్ వ్యవస్థ ఉండేలా ఏర్పాట్లు చేయాలన్నారు. సిబ్బంది షిఫ్ట్ విధానంలో అందుబాటులో ఉండాలని, భక్తులకు తాగునీరు, వైద్య శిబిరం అందుబాటులో ఉంచాలన్నారు. నిమజ్జన సమయంలో తీసుకోవల్సిన చర్యలపై ఇంజనీరింగ్, ప్రజారోగ్య విభాగం అధికారులకు మార్గనిర్దేశం చేశారు. ఎంఈ గోమతి, ఎంహెచ్ఓ డాక్టర్ లోకేష్, డీఈలు, ఏఈలు, శానిటరీ ఇన్స్పెక్టర్ పాల్గొన్నారు.

డెయిరీ కార్మికుల నిరసన



ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: వేతన బకాయిలు చెల్లించాలని కోరుతూ స్థానిక అమూల్ డెయిరీ ఎదుట రిలే నిరాహార దీక్షలు చేస్తున్న విజయ డెయిరీ కార్మికుల దీక్షలు ఆదివారానికి ఐదో రోజుకు చేరుకుంది. వేతనాల కోసం దీక్షలు చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడాన్ని నిరసిస్తూ డెయిరీ కార్మికులు అర్ధనగ్నంగా నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ తీరుని నిరసిస్తూ నినాదాలు చేశారు. ప్రభుత్వం వెంటనే తమ వేతన బకాయిలను చెల్లించాలని డెయిరీ కార్మికుల యూనియన్ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు.

పకడ్బందీగా సిఎం పర్యటన ఏర్పాట్లు

అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయండి : కలెక్టర్



ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ వెంకట రమణారెడ్డి

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈనెల 18,19 తేదీన తిరుపతి, తిరుమలలో పర్యటించనున్నారు. తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు -2023 సందర్భంగా శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించి తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ తల్లిని దర్శించుకుని అనంతరం తిరుపతిలో పలు అభివద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాల్లో పాల్గొంటారు. ఈనేపథ్యంలో జిల్లా కలెక్టర్ కె.వెంకట రమణరెడ్డి ఆదివారం సిఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించి దిశానిర్దేశం చేశారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలని కోరారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో శ్రీనివాస సేతు, గంగమ్మ తల్లి గుడి వద్ద వివిధ శాఖల భద్రతా ఏర్పాట్లను నగరపాలక కమిషనర్ హరితతో కలిసి కలెక్టర్ పరిశీలించి అధికారులు చేపట్టాల్సిన విధులపై పలు సూచనలు చేశారు. శ్రీనివాససేతు ప్రారంభోత్సవం, ఎస్‌వి ఆర్ట్స్ కళాశాల నూతన హాస్టల్ భవనాల ప్రారంభ శిలాఫలకం ఆవిష్కరణ, టీటీడీ ఉద్యోగులకు ఇంటి స్థలాలు కేటాయింపు పత్రాల పంపిణీ కార్యక్రమాలకు సంబంధించి ఆయా ప్రాంతాల్లో స్టేజీ ఏర్పాట్లు పక్కాగా ఉండాలన్నారు. అలాగే ఫైర్ అధికారులు ఫైర్ సేఫ్టీ చర్యలు, లైవ్ ఏర్పాట్లు, విద్యుత్ నిరంతరాయంగా ఉండాలని, తగినన్ని జనరేటర్ల ఏర్పాటు చేయాలని, బ్యారికేడింగ్ సరిపడా ఏర్పాటు చేయాలన్నారు. భద్రత ఏర్పాట్లు పటిష్టంగా ఉండాలని పోలీసు అధికారులకు సూచించారు. ఎలాంటి చిన్న పొరపాటుకు తావివ్వకుండా ఏర్పాట్లు ఉండాలని సూచించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ఎస్ఈ, ఏపీ ఎస్పిడిసిఎల్ కష్ణారెడ్డి, జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ అధికారి బాల కొండయ్య, మునిసిపల్ ఇంజినీరింగ్ అధికారులు, గంగమ్మ గుడి చైర్మన్ గోపి యాదవ్, టెంపుల్ ఈఓ ముని కష్ణయ్య, సెట్విన్ సీఈఓ మురళి కష్ణ పాల్గొన్నారు.

శ్రీనివాస సేతు ప్రతిష్టాత్మక ప్రాజెక్టు

నగర కమిషనర్ హరిత

ప్రజాశక్తి- తిరుపతిటౌన్: తిరుపతి నగరానికే ప్రతిష్టాత్మక ప్రాజెక్టు అయిన శ్రీనివాస సేతును ఈనెల 18వ తేదీ సోమవారం ముఖ్యమంత్రి వైఎస్. జగన్ మోహన్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించుకోవడం ఎంతో సంతోషదాయకమని తిరుపతి నగరపాలక కమిషనర్ హరిత అన్నారు. ఆదివారం ఉదయం ప్రారంభానికి సిద్ధమవుతున్న శ్రీనివాససేతు ప్రాజెక్టు పనులను నగరపాలక కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ వివరిస్తూ దాదాపు రూ.650 కోట్లతో 6 కి.మీ నిర్మాణం తిరుపతి స్మార్ట్‌సిటీ కార్పొరేషన్, టిటిడి సంయుక్తంగా నిర్వహించడం జరిగింది. శ్రీనివాససేతు తిరుపతి, తిరుమల యాత్రికులకు, నగర ప్రజలకు అందుబాటులోకి రావడం ఎంతో గర్వకారణంగా భావిస్తున్నామని తెలిపారు.

మండలం వైసిపి అధ్యక్షులుగా పూర్ణచంద్రారెడ్డి

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: గంగాధర నెల్లూరు మండల వైసీపీ అధ్యక్షుడిగా పూర్ణచంద్రారెడ్డిని నియమిస్తున్నట్లు పార్టీ జిల్లా కార్యాలయం నుంచి ఉత్తర్వులు అందాయి. పూర్ణచంద్రారెడ్డి మాట్లాడుతూ తనను గంగాధర నెల్లూరు వైసిపి అధ్యక్షుడిగా ఎంపిక చేసినందుకు కృషిచేసిన మండల, జిల్లా నేతలతో పాటు ప్రత్యేకంగా డిప్యూటీ సీఎం నారాయణస్వామికి కృతజ్ఞతలు తెలిపారు.



ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి -కుప్పం: నియోజకవర్గం కృష్ణదాసనపల్లి పంచాయతీ ముత్తార్లపల్లి గ్రామంలో డాక్టర్ సురేష్ బాబు , హరిత ఆధ్వర్యంలో బీఆర్డి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి, కుప్పం వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఆరోగ్య శిబిరానికి 150 మంది అన్ని వయసుల వారు వైద్య పరీక్షలు చేసుకున్నారు. ఈ ఆరోగ్య శిబిరాల్లో, వైద్య నిపుణుల పర్యవేక్షణలో మందులను అవసరమయిన వారికి అందించారు.



జిల్లా ఉత్తమ ఉపాధ్యాయినికి బాల్యమిత్రుల రివార్డు

ప్రజాశక్తి-నగరి : మండలంలోని గుండ్రాజుకుప్పం మండలపరిషత్ పాఠశాలలో సెకండరీ గ్రేడ్ టీచర్‌గా పనిచేస్తున్న బి.సుజాత ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయిని అవార్డును పొందారు. ఈ వార్తను పత్రికల ద్వారా, సామాజిక మాధ్యమాల ద్వారా ఆమె బాల్యమిత్రులు తెలుసుకున్నారు. అందరూ కలసి వెళ్లి ఆమెను సత్కరించాలని నిర్ణయించుకొని ఆదివారం నగరి పట్టణంలోని ఆమె నివాసానికి చేరుకున్నారు. స్నేహితురాలిని సత్కరించి స్నేహమాధుర్యాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత సుజాత మాట్లాడుతూ అవార్డుతో పాటు స్నేహితుల సత్కారం పొందడం చాలా గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గణపతి, గోవింద్, వేలు, మహేశ్వరి, ప్రవీణ్, శాంతి, పుష్ప, జమునారాణి, తేజోవతి, మీనా, దేవి పాల్గొన్నారు.

వేద విశ్వ విద్యాలయంలో
ఘనంగా సామవేద ఉపాకర్మ

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయంలో సామవేద విభాగ పక్షాన విభాగాధ్యక్షులు డాక్టర్ గిరిజా ప్రసాద్ షడంగి ఆధ్వర్యంలో సామవేద ఉపాకర్మ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పంచగవ్య విధి, మహా సంకల్పపఠనం, పుణ్యాహవచనం, విఘ్నేశ్వర పూజ, ఋషి, దేవతా, పితృ పూజలు, బ్రహ్మాది దేవతల కలశపూజ ,దేవతా తర్పణములు, హోమ విధి ,విద్యార్థులందరిచే నూతన యజ్ఞోపవీత ధారణము, ఉపరిస్థాతంత్రము, మాంజీబంధనము మొదలైన కార్యక్రమములు ఆచరించి అధ్యాపకులు, విద్యార్థులందరూ సామవేద అధ్యయనం చేసి కంకణం ధరించారు. ఈ కార్యక్రమం ప్రతి సంవత్సరం భాద్రపద మాసంలో వచ్చే శుక్లపక్ష హస్తా నక్షత్రమున సామవేద ఉపాకర్మ ఆచరించుట పరంపరగా వస్తున్న ప్రక్రియ దానిలో భాగంగానే వేద విశ్వవిద్యాలయంలో గత 15 సంవత్సరాలుగా ఆచరిస్తూ ఉన్నారు. ఈ కార్యక్రమంలో సామవేద అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం



ప్రజాశక్తి - ఓజిలి: పెళ్లకూరు చాగణం లలితమ్మ భాస్కర్ రావు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తిరుపతి శ్రీ వెంకటేశ్వర అరవింద్ నేత్రలయం సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం ఆదివారం విజయవంతంగా నిర్వ హించారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష ఆదరణ లభించింది. మండలంలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన సుమారు 200 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను, కంటి అద్దాలను పంపిణీ చేశారు. మేనేజింగ్ డైరెక్టర్ చాగణం గౌరిశంకర్, సీఈ వో సీతారామ్ నాయుడు మాట్లా డుతూ అనుభ వం కలిగిన స్పెష లిస్ట్ వైద్యులు ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి తగు సలహాలు, సూచనలు ఇచ్చామని తెలిపారు. 23 మంది రోగులకు ఉచితంగా కంటి ఆపరేషన్‌లు చేయిస్తున్నట్లు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఏవో కృష్ణ గల్లా , అరవింద్ నేత్రాలయ సిబ్బంది గౌరీ శంకర్ వైద్య అధికారులు పాల్గొన్నారు.

ప్రెస్‌క్లబ్ అధ్యక్ష కార్యదర్శులుగా కామేష్, చంద్ర





ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక ఆదివారం జరిగింది. ప్రెస్‌క్లబ్ అధ్యక్షులుగా ఏ.కామేష్ (ప్రజాశక్తి), ప్రధాన కార్యదర్శిగా బి.చంద్రశేఖం (సుమన్ టీవీ) ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. గౌరవాధ్యక్షుడిగా వీసీ వెంకటయ్య (వాస్తవపదం), ఉపాధ్యక్షులుగా వై.కోటేశ్వరబాబు (విశాలాంధ్ర), మునికృష్ణారెడ్డి (సిటీకేబుల్), సంయుక్త కార్యదర్శులుగా మెహర్ (వార్త), టీసీ బత్తెయ్య (ఆంధ్రప్రభ), కార్యనిర్వాహక కార్యదర్శిగా బి.రవిరెడ్డి (మనం), కోశాధికారిగా కే.మునిమోహన్ (సాక్షి), పీఆర్వోగా యాసిన్ (యువదర్శిని), ఏపీఆర్వోగా బాలాజీ (వీ6), న్యాయ సలహాదారుగా కేసీ అంకయ్య (సూర్యబెల్స్), ప్రెస్‌క్లబ్ ఇన్‌ఛార్జిగా చాన్‌బేగం (జనంకోసం), గౌరవ సలహాదారుగా బొమ్మినేటి హరిబాబు యాదవ్ (ఆంధ్రప్రభ), కార్యనిర్వాహక సభ్యులుగా కే.చంద్రశేఖర్, ఈశ్వరయ్య నియమితులయ్యారు. పాత్రికేయుల సంక్షేమంతో పాటు సమాజహితం కోరి ఈ ప్రెస్‌క్లబ్ పనిచేస్తుందని నూతనంగా ఎన్నికైన కార్యవర్గం తెలిపింది. కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు ఎంవి.రమణ, వి.శ్రీరాములు, ఈశ్వరయ్య, వి.రవి, సి.వెంకటేష్, సుబ్బారావు, టి.రామచంద్ర, రమేష్, హరీష్, రఫీ పాల్గొన్నారు.

గ్రామ సింహాలను అరికట్టండి



ప్రజాశక్తి -బంగారుపాళ్యం : గ్రామ సింహాలను నివారించాలని ప్రజలు కోరుతున్నారు. గ్రామాల్లో అధికంగా గ్రామ సింహాలు వున్నాయని వాటి వల్ల వాహనదారులకు, చిన్న పిల్లలకు సమస్యలు ఎక్కువవుతున్నాయని, ద్విచక్ర వాహనాలు నడుపుతున్నప్పుడు గ్రామ సింహాలు ముకుమ్మడిగా అడ్డంగా దూరి ద్విచక్ర వాహనదారులకు వాహనాన్ని ప్రమాదాలకు గురి చేస్తున్నాయని వీటి వలన అధిక సంఖ్యలో ప్రజలు గాయాలు పాయలవుతున్నారని పలువురు ఆసుపత్రిలో చికిత్సలు చేసుకున్నట్టు తెలుపుతున్నారు. వీటి సంఖ్య దినదినం అధికమైపోతోందని వీటిని నివారించాల్సిన అధికారులు చర్యలు చేపట్టడంలేదన్నారు. వాటి సంఖ్య ఎక్కువ అవుతోందని ఇకనైనా సంబంధిత అధికారులు గ్రామ సింహాలు నివారించేందుకు తగిన చర్యలు తీసుకొని ప్రజల ప్రాణాలను కాపాడాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు.

వినాయక చవితి సందర్భంగా చిత్రకారుని చిత్ర కళా స్పందన



ప్రజాశక్తి- యాదమరి: వినాయక చవితి సందర్భంగా యాదిమరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆర్ట్ మాస్టర్ కే దామోదరాచారి చిత్రాన్ని రూపొందించారు. చిత్రం పేరు వీణగణపతి జల వర్ణ చిత్రం విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడు అభయ గణేశుడు ని హృదయ వికాసంకు నాంది భక్తుల కొలిచే భక్తకోటి కష్టాల తొలగిపోయి జీవితం వీణానాదం ల సుఖ సంతోషాలు వస్తాయని చాటి చెప్పే చిత్రం..

నష్టపరిహారం చెల్లించకుండానే టీటీడీ ఉద్యోగులకు పట్టాలు ఇస్తారా: మురుగేషన్ ప్రభు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతి జిల్లా వనమాల పేట మండలంలోని పాతిరేడు అరణ్య గ్రామ లెక్క దాఖలలో 189 మంది ఎస్సీ ఎస్టీలకు కమ్యూనిటీ జాయింట్ ఫార్మింగ్ సొసైటీ(సిజెఎఫ్ఎస్) పేరిట 1980 సంవత్సరంలో 289 ఎకరాల విస్తీర్ణంలో డి నమూనా పట్టాలను మంజూరు చేశారని, నేడు టిటిడి ఉద్యోగులకు భూసేకరణలో భాగంగా తీసుకున్న భూములకు పూర్తిస్థాయిలో నష్టపరిహారం చెల్లించకుండా టీటీడీ ఉద్యోగస్తులకు పట్టాలు ఎలా మంజూరు చేస్తున్నారని వీసీకే పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ మురుగేషన్ ప్రభు ప్రశ్నించారు. ఆదివారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2018లో అప్పటి ప్రభుత్వం 2008 జీవో ద్వారా సొసైటీలను రద్దుచేసి, వ్యక్తిగత పట్టాలను మంజూరు చేయడానికి సంకల్పించిందన్నారు. ఇదే అదునుగా చేసుకున్న అక్కడి రెవెన్యూ అధికారులు గతంలో డి నమునా పట్టాలు పొందిన వారి వారసులను కాకుండా వేరే సామాజిక వర్గానికి చెందిన వారికి అధిక మొత్తంలో డబ్బులు తీసుకొని భూ కేటాయింపులు చేశారని ఆరోపించారు. గతంలో ఏపీఐఎస్సీ చైర్మన్గా వ్యవహరించిన ప్రస్తుత మంత్రి రోజా, రెవెన్యూ అధికారులు సంఘటితమై ఎస్సీ ఎస్టీలకు సంబంధించిన సీజేఎఫ్ఎస్ భూములలో నకిలీ వారసత్వ ధ్రువపత్రాలను సృష్టించి 80 ఎకరాల భూములను అగ్రకులాల వారికి బినామీ పేర్లతో భూ బదలాయింపు చేయడం జరిగిందన్నారు. ఈ సమస్యపై రాష్ట్ర ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు న్యాయం జరగకపోవడం శోచనీయమన్నారు. నష్టపరిహార విషయంలో 2023 పరంగా కాకుండా 2021 మార్కెట్ వాల్యూ ప్రకారం నష్టపరిహారం చెల్లించడం దళితుల పట్ల చిన్నచూపు చూపడం కాదా అని ప్రశ్నించారు. అసైన్మెంట్ భూమి చట్ట ప్రకారం ఐదు ఎకరాలకు మించి ఉండరాదని, కానీ చుక్క శేఖర్ అనే వ్యక్తి కుటుంబ సభ్యులపై మొత్తం 15 ఎకరాల భూమి ఉందని గుర్తించామన్నారు. పైగా ఇతను దళిత సామాజిక వర్గానికి చెందిన వారు కూడా కాదన్నారు. ఇందులో ఓ మైనర్ బాలికపై కూడా భూ బదలాయింపు చేశారని ఆరోపించారు. నిజమైన వారసులకు పట్టాలు మంజూరు చేయాలని, నష్టపరిహారం పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో నిరంతర పోరాటానికి శ్రీకారం చుడుతామని అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విసీకే పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షులు పరమేష్, బహుజన సేవా సంఘం అధ్యక్షులు దిలీప్ కుమార్ పాల్గొన్నారు.

'సామాన్యుని చేతిలో అసమాన్యమైన అస్త్రం ఆర్టిఐ చట్టం'

ప్రజాశక్తి-రొంపిచెర్ల: ఆర్‌టిఐ ప్రథమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని విజయవాడలోని ప్రెస్ క్లబ్ లో ఉభయ తెలుగు రాష్ట్రాల వ్యవస్థాపక ఆర్టిఐ అధ్యక్షులు జి. ముత్తు అధ్యక్షతన వేడుకగా నిర్వహించారు. కార్యక్రమంలో వారు నిజానిర్దేశం చేస్తూ హక్కులు, చట్టాలు వినియోగం, అందులో ముఖ్యంగా సమాచార హక్కు చట్టం ఆవశ్యకత గ్రామస్థాయి నుండి ఎలా ప్రజలకు అవగాహన కల్పించాలి, సమాచార హక్కు చట్టం ఉపయోగించి వారి అవసరాలలో ఎలాంటి భూమిక పోషించి తోడ్పడలో వివరించారు. ఆర్టిఐ కరపత్రాలు మాయ గ్రామీణ ప్రాంతాలలో విడుదల కార్యక్రమం నిర్వహణలో భాగంగా ఆదివారం చిత్తూరు జిల్లా రొంపిచెర్ల మండలం కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్టిఐ కోఆర్డినేటర్ డాక్టర్ జి వి ఎస్. బాబు ప్రసంగించారు. ఆర్టిఐ ని కరపత్రాలను ప్రజలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఐ చిత్తూరు జిల్లా కన్వీనర్ డాక్టర్ టి. రఘునాథ్, ఆర్టిఐ రొంపిచెర్ల మండల కన్వీనర్ మల్లేపల్లి వెంకటేష్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాయలసీమ జిల్లాల అధికార ప్రతినిధి బంగారు నారాయణస్వామి, బీసీ సంక్షేమ సంఘం రొంపిచెర్ల మండల అధ్యక్షుడు గుండ్లూరు నూరేష, బర్డ్ స్వచ్ఛంద సేవ సంస్థ



ప్రతినిధి వి.సుధాకర్ రెడ్డి, వెంకట్రామిరెడ్డి, సీనియర్ సిటిజన్ ఆర్ రాజన్న, షామియానా సప్లయర్స్ రవి పాల్గొన్నారు.

తల్ సైనిక్ పోటీలలో పాల్గొననున్న ఎన్‌సిసి క్యాడేట్లకు ఘనంగా వీడ్కోలు

ప్రజాశక్తి - క్యాంపస్ : ఢిల్లీలో ఈ నెల 19 నుంచి 30 వరకు జరుగనున్న థల్ సైనిక్ పోటీలలో పాల్గొనేందుకు తిరుపతి ఎన్. సి. సి గ్రూప్ హెడ్ క్వార్టర్స్ నుంచి 27 మంది ఎన్. సి. సి కెడెట్లుకు ఆదివారం ఘనంగా వీడ్కోలు పలికారు. జాతీయ స్థాయి థల్ సైనిక్ పోటీలలో విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ తిరుపతి ఎన్. సిసి అధికారులు పోటీకి ఎంపికైన మహిళా ఎన్. సి. సి కెడెట్లులలో ఆత్మవిశ్వాసం నింపిన విధానం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎన్ సిసి డైరెక్టరేట్ లకు చెందిన 30 వేల మంది బాలికల నుంచి ప్రతిభ కనబరిచిన 24 మందిని ఎంపిక చేసి తిరుపతిలోని ఎన్. సి. సి గ్రూప్ హెడ్ క్వార్టర్స్ పరిధిలో పది వారాలపాటు నిపుణులు శిక్షణ ఇచ్చారు. ముఖ్యంగా అడవుల్లో దారితప్పినప్పుడు క్షేమంగా బయటకు తిరిగి రావడం, శత్రు సైనికుల జాడను గుర్తించేందుకు దట్టమైన అడవుల్లో సాయంత్రం ఖచ్చితమైన ప్రాంతాన్ని గుర్తించే మ్యాప్ రీడింగ్, శత్రు సైనికులకు దొరికిన సమయంలో సైగల ద్వారా సమాచారం ఇవ్వడం, అడవుల్లో ఆహారం దొరకని క్లిష్ట సమయంలో వ్యవహరించాల్సిన ఆరోగ్యపరమైన సూచనలు, జాగ్రత్తలు లాంటి ముఖ్యమైన అంశాలపై పది రోజుల పాటు



తిరుపతిలో శిక్షణ పొందిన 24 మంది బాలికలను అధికారులు, వందలాది మంది ఎన్. సి. సి కెడెట్లులపై శిక్షణా కేంద్రం నుంచి కిలోమీటర్ దూరం ఉన్న ప్రధాన ద్వారం వరకు పోలవరం కురిపిస్తూ తీసుకెళ్లారు. జాతీయస్థాయి తల సైనిక్ పోటీలలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ డైరెక్టరేట్ కు గుర్తింపు తీసుకొని రావాలని స్ఫూర్తిదాయకంగా వ్యవహరించారు. తిరుపతిలోని ఎన్. సి. సి గ్రూప్ హెడ్ క్వార్టర్స్ శిక్షణ కేంద్రం భారత్ మాతాకీ జై అనే నినాదాలతో హోరెత్తింది. ఈ కార్యక్రమంలో ఎన్సిసి ఉన్నతాధికారులు కమాండర్ ప్రకాష్, సిబ్బంది మహమ్మద్ సియాజుద్దీన్, జ్ఞానేశ్వర్, వంశీ, బషీర్, తదితరులు పాల్గొన్నారు.

పీఎం, సీఎంలకు రుణపడి ఉంటాం..

రాష్ట్ర హోటల్ అండ్ రెస్టారెంట్స్ అసోసియేషన్

ప్రజాశక్తి- తిరుపతి సిటి: ఆంధ్రప్రదేశ్‌లో టూరిజంని డెవలప్మెంట్ చేయడంతో పాటు హోటల్ అండ్ రెస్టారెంట్స్ చిన్న పరిశ్రమ రంగాలను అభివృద్ధి చేస్తామని ఏపీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి, భారత ప్రధాని నరేంద్ర మోడీ హామీ ఇవ్వడంపై రాష్ట్ర హోటల్స్ అండ్ రెస్టారెంట్స్ అసోసియేషన్ సభ్యులు వారిద్దరికి రుణపడి ఉంటామని ఆ అసోసియేషన్ ఏపీ తెలంగాణ రాష్ట్రాల అధ్యక్షులు ఆర్‌వి.స్వామి వెంకటరెడ్డి తిరుపతి అధ్యక్షులు వీరాంజనేయులు (చిల్లీస్ అంజి) తెలియజేశారు. తిరుపతిలోని ఓ హోటల్లో ఆదివారం వారు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో హోటల్స్ అండ్ రెస్టారెంట్స్ యజమానులు ప్రతినిధులు మూడు ప్రధాన సమస్యలతో బాధపడుతున్నారని ఒకటి రాత్రి 12 గంటల వరకు హోటల్స్ తెరిసి ఉంచుకోవచ్చని జీవో ఉన్న పోలీసులు ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు. హోటల్ అండ్ రెస్టారెంట్స్‌ను చిన్న పరిశ్రమలుగా గుర్తించాలని ఇప్పటికే కర్ణాటక మహారాష్ట్రల్లో వాటిని చిన్న పరిశ్రమలుగా గుర్తించిన విషయాన్ని మంత్రి ఆర్కే రోజా ప్రోత్సాహం సహాయ సహకారాలతో సీఎం, పియం, రాష్ట్ర పరిశ్రమల శాఖామంత్రి టూరిజం ప్రిన్సిపల్ సెక్రటరీ దష్టికి తీసుకువెళ్లిన విషయాన్ని గుర్తుచేశారు. రాష్ట్రంలో విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి మూడు ప్రాంతాల్లో హోటల్ అండ్ రెస్టారెంట్‌లో పనిచేస్తున్న వారికి స్కిల్ డెవలప్మెంట్ టూరిజం విభాగంతో అనుసంధానమై, శిక్షణ ఇచ్చేందుకు అవసరమైన స్థలాన్ని ఇవ్వాలని అసోసియేషన్ తరపున కోరమన్నారు. ఈ



మూడు ప్రధాన డిమాండ్ల పరిష్కారానికి సానుకూలంగా సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి, పిఎం నరేంద్ర మోడీ మంత్రులు ఆర్కే రోజా, అమర్నాథ్, టూరిజం శాఖ ఉన్నతాధికారులు సహాయ సహకారాలు అందిస్తామని చెప్పడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర హోటల్స్ అండ్ అసోసియేషన్ బలోపేతములో భాగంగా తిరుపతి హోటల్స్ అండ్ రెస్టారెంట్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగిందన్నారు. తిరుపతి హోటల్స్ అండ్ రెస్టారెంట్ అసోసియేషన్ అధ్యక్షులుగా వీరాంజనేయులు (చిల్లీస్ అంజి), సెక్రటరీగా నితిన్ చక్రవర్తిని ట్రెజరర్‌గా శ్రీహరి లతోపాటు నూతన కార్యవర్గాన్ని మెంబర్లను ఎన్నుకోవడం జరిగిందన్నారు. వీరి ప్రమాణ స్వీకారోత్సవం జరుగుతుందని రాష్ట్రంలోని హోటల్స్ అండ్ అసోసియేషన్ యజమానులు ప్రతినిధులు మేనేజర్లు అసోసియేషన్ రాష్ట్ర జిల్లా తిరుపతి నేతలు సభ్యులుప్రతి ఒక్కరు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి అసోసియేషన్ రాష్ట్ర సెక్రటరీ నాగరాజు ట్రెజరర్ పూర్ణ చంద్ జోనల్ ఉపాధ్యక్షులు చిన్నపరెడ్డి ఏపీ రాష్ట్ర హోటల్ అండ్ రెస్టారెంట్ మాజీ అధ్యక్షులు బాలకష్ణారెడ్డి శ్రీనివాసులు రెడ్డి శ్రీకష్ణ బట్ ఎం,వెంకయ్య డిఆర్.కుమార్ స్వామిరెడ్డి, వీరాజ్ రాయల్ తదితర ప్రముఖులు అసోసియేషన్ నేతలు హాజరవుతారని తెలిపారు.



నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రముఖులు

ప్రజాశక్తి -బైరెడ్డిపల్లి: మండలం చప్పిడిపల్లి పంచాయతీ మోట్లపల్లి గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు సుధాకర్ రెడ్డి కుమారుడి వివాహం సందర్భంగా వారి ఆహ్వానం మేరకు శనివారం రాత్రి వారి నివాసం వద్దకు వెళ్లి కుటుంబ సభ్యులను కలుసుకొని పెళ్లికుమారుడికి పలమనేరు నియోజకవర్గ శాసనసభ్యులు వెంకటే గౌడ శుభాకాంక్షలు తతెలిపారు. వైయస్సార్ పార్టీరాష్ట్ర కార్యదర్శి రాజంపేట నియోజకవర్గ పరిశీలకులు మొగసాల కృష్ణమూర్తి .దయానంద గౌడు . వైస్ ఎంపీపీ రూపా జై కుమార్. సర్పంచ్ విజయ. ఆలపల్లి సర్పంచ్ రమణారెడ్డి బైరెడ్డిపల్లి వైఎస్ఆర్ పార్టీయువ నాయకులు . రెడ్డి వీనస్ (రాజు)శైలేష్ వైస్ చెప్పిడి పల్లి మాజీ సర్పంచ్ అశోక్ రెడ్డి. ఎంపీపీ సర్పంచులు పాల్గొన్నారు.

20, 21న వాలీబాల్ టోర్నమెంట్

ప్రజాశక్తి -కోట : వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకొని కోట మండలం గూడలిలో గూడలి వేమారెడ్డి, షనీల్ కుమార్ రెడ్డి యూత్ ఆధ్వర్యంలో ఈనెల 20,21 తేదీలలో బుధవారం,గురువారం వాలీబాల్ టోర్నమెంటు నిర్వహిస్తామని ఆములూరు నాగార్జున్ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఈ టోర్నమెంట్‌లో కోట, వాకాడు, చిట్టమూరు, చిల్లకూరు, ఓజిలి మండలాల వాలీబాల్ క్రీడాకారులు తమ ఆధార్ కార్డుతో ఈ టోర్నమెంట్‌లో పాల్గొన వచ్చన్నారు. ఈ ఐదు మండలాలలోని వాలీబాల్ క్రీడాకారు లందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని టోర్నమెంటులో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. తమ ఆధార్ కార్డులతో టోర్నమెంట్‌లో గెలుపొందిన క్రీడాకారులకు మొదటి బహుమతి 15 వేలు, రెండవ బహుమతి 7వేలు రూపాయలు ఇస్తామని తెలిపారు. ఎంట్రీలను సోమవారం, మంగళవారం సాయంత్రం లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ఎంట్రీ ఫీజ్ లేదని, 8179158665, 9848769064, 918340801771 నెంబర్లను సంప్రదించాలన్నారు.

గడపగడపకు



మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే

ప్రజాశక్తి - పిచ్చాటూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సచివాలయ, వలంటీర్ల వ్యవస్థతో గ్రామంలోనే అన్ని సమస్యలు పరిష్కారం అయ్యేలా నాంది పలికారని, ఇంకా ఎవరికైనా అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందకపోతే వారి సమస్య పరిష్కరించేందుకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్ర మానికి శ్రీకారం చుట్టారని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూ లం పేర్కొన్నారు. ఆదివారం సత్యవేడు నియోజకవర్గంలోని పిచ్చాటూ రు మండల కేంద్రంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంను స్థానిక ఎమ్మెల్యే ఆదిమూలం ఆధ్వర్యంలో వైసీపీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ముందు గంగమ్మ గుంట వద్ద గంగమ్మ కు ప్రత్యేక పూజలు చేసి కార్యక్రమం మొద లుపెట్టారు. ఎమ్మెల్యేకు ప్రతి గడపలో ఆత్మీయ స్వాగతం లభించింది. ప్రజాప్రతినిధులు, అధికారుల నడుమ ఎమ్మెల్యే గ్రామాల్లోని ప్రతి ఇంటికి వెళ్లి సంక్షే మ పథకాలను వివరిస్తూ అవి సకా లంలో అందుతున్నాయా? లేదా? అని ఆరా తీశారు. సంక్షేమం బుక్‌లెట్ లు పంపిణీ చేశారు. స్థానిక సమస్యలు తెలుసుకుని వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారు. అనంతరం స్థానిక మీడియా ప్రతినిధులతో మాట్లా డారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి విష్ణు ప్రియ, ఎంపీడీవో శ్రీనివాసులు, తహశీల్దారు మధుసూదన్ రావు, రాష్ట్ర కార్యదర్శి భాస్కర్ నాయుడు, మార్కెటింగ్ నెంబర్ నలిని, సచివాలయం కన్వీనర్ తొప్పయ్య, సుబ్రహ్మణ్యం రెడ్డి, చాలపతి రాజు, మోహన్, పాల పద్మనాభం, కిరణ్, చంద్ర మండలానికి చెందిన ప్రజా ప్రతినిధులు వైసీపీ శ్రేణులు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

ఫోన్ చేస్తే వెంటనే పలుకుతా: వెందోటి

ప్రజాశక్తి - బాలాయపల్లి : తిరుపతి జిల్లా వైసిపి అధ్యక్షులు, వెంకటగిరి నియోజకవర్గం సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి సహకారంతో 'మీకు అందుబాటులో ఉంటాను... మీ సమస్యపై ఫోన్ చేస్తే వెనువెంటనే సైనికుడిలా పనిచేస్తాను...'అని బాలాయ పల్లి మండల వైసిపి అధ్యక్షుడు వెందోటి కార్తిక్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం బాలాయపల్లిలో విలేకరుల సమావేశ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేదవాడికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందిం చేందుకు తాము ముందుంటామన్నారు. సమస్యలపై ఫోన్ చేస్తే ఆ సమస్యను వెంటనే పరిష్కారమార్గం చేపడతా మన్నారు. బాలాయపల్లి మండల ప్రజలకు వినాయక చవితి సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో బాలాయపల్లి సహకార సంఘం అధ్యక్షుడు పల్లంటి రాంబాబు నాయుడు, వైసిపి నాయకుడు, ఎన్‌బికెఆర్ కళాశాల అధ్యాపకుడు వెందోటి హరికృష్ణ రెడ్డి, వైసిపి నాయకుడు గుర్రం రామ్మూర్తి యాదవ్ పాల్గొన్నారు.



స్టీరింగ్ రాడ్ కట్

పొలాల్లోకి దూసుకెళ్లిన కర్ణాటక ఆర్టీసీ బస్సు

ప్రజాశక్తి -సోమల: తిరుపతి నుండి చిక్బల్లాపూర్ వెళుతున్న కర్ణాటక ఆర్టీసీ బస్సు సదుం మండలం నాగిరెడ్డిపల్లి చెరువు కట్ట మలుపు వద్ద స్టీరింగ్ రాడ్ కట్టయిపోవడంతో డ్రైవర్ చాకచక్యంగా బస్సును పక్కనే ఉన్న పొలాల్లోకి మళ్ళించడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ సంఘటన మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో జరగడంతో బస్సులోని ప్రయాణికులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. అయితే ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు.

ద్విచక్ర వాహనాలు ఢీ

ఇద్దరికీ గాయాలు



ప్రజాశక్తి -సోమల: మండల కేంద్రమైన సోమల సమీపంలోని ఓ నర్సరీ వద్ద ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఒకదానికొకటి ఢీకొనడంతో ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. నెల్లి మందకు చెందిన రాజేష్, సూరయ్య గారి పల్లెకు చెందిన నరసింహులు ఇరువురు ద్విచక్ర వాహనంలో ఎదురెదురుగా ఢీకొన్నారు. నరసింహులు తీవ్రంగా గాయపడడంతో తిరుపతి రుయా ఆసుపత్రి నందు చికిత్స పొందుతున్నాడు. రాజేష్ పీలేరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు సమాచారం.

వడ్డెర సంక్షేమ సంఘంకు సహకరిస్తా: ఎమ్మెల్యే

ప్రజాశక్తి -యాదమరి: వడ్డెర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చేపట్టి ప్రతి కార్యక్రమానికి తన వంతు సహాయ సహకారం అందిస్తానని చిత్తూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు తెలిపారు. ఆదివారం యాదమరి మండల వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షుడు రవీంద్ర రాజు కుమారుని నిశ్చితార్థానికి ముఖ్యఅతిథిగా చిత్తూరు ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు పాల్గొన్నారు. వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు కార్పొరేషన్ 25 వార్డు కౌన్సిలర్ దేవరాజులు, ఏపీ వడ్డెర సంక్షేమ సంఘం డైరెక్టర్ మురగయ్య మీడియా అధికార ప్రతినిధి జయ చంద్ర, వడ్డెర సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు లక్ష్మయ్య, అశోక్య, యువత అధ్యక్షులు హరిబాబు, తెలుగుదేశం నాయకులు వినాయక రౌండర్, పూర్ణచంద్ర మొరార్చి ,రబ్బీ, రుద్రయ్య, పలువురు ప్రముఖులు దేశం నాయకులు పాల్గొన్నారు.



వినాయక విగ్రహాలు పంపిణీ

ప్రజాశక్తి -తిరుచానూరు: పర్యావరణ హితం కోసం ప్రభుత్వ విప్, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చేపడుతున్న సేవాతత్వం ఆదర్శనీయమని తిరుపతి వినాయక నిమజ్జన కమిటీ సభ్యులు భానుప్రకాష్ రెడ్డి, సామంచి శ్రీనివాస్, నవీన్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. తిరుచానూరు మార్కెట్ యార్డ్ లో 1 లక్షా 15 వేల మట్టి వినాయక విగ్రహాలు పంపిణీని కమిటీ సభ్యులు పర్యవేక్షించారు. పూజా విధానం కు సంబంధించిన కరపత్రాలను కమిటీ సభ్యులు ప్రజలకు అందించారు. పర్యావరణ పరిరక్షణకు ఎమ్మెల్యే చెవిరెడ్డి చేపడుతున్న ప్రక్రియ నిర్విఘ్నంగా కొనసాగాలని ఆకాక్షించారు.

నిమజ్జనానికి రూ.25 లక్షలు కేటాయింపు

హైదరాబాద్, ముంబై తరహాలో వినాయక చవితి వేడుకలు తిరుపతి వేదికగా సాగుతున్నాయని తిరుపతి వినాయక నిమజ్జన కమిటీ పేర్కొంది. ఈ క్రమంలో రాజకీయాలకు అతీతం గా కమిటీ ఏర్పాటై సేవ చేస్తున్నట్లు వెల్లడిం చారు. ఈ క్రమంలో తుడా ఛైర్మన్ గా తొలిసారి బాధ్యతలు చేపట్టిన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి వినాయక నిమజ్జన కమిటీకి 25 లక్షల రూపాయల నిధులు కేటాయించినట్లు పాలకమండలి లో తీర్మానం చేయడం శుభపరిణామం అన్నారు. తాను తిరుపతి వినాయక నిమజ్జన కమిటీకి సంపూర్ణ సహకారం అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈ క్రమంలో నిమజ్జన కమిటీ సభ్యులు మోహిత్ రెడ్డికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుచానూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీ విద్యా గణపతి నాయుడు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్ మృతికి కలెక్టర్, డ్వామా పీడీ సంతాపం

ప్రజాశక్తి -ఏర్పేడు: మండలం లోనిగ్రామీణ ఉపాధి హామీలో మోదుగులపాళ్యం పంచాయతీ ఫీల్డ్ అసి స్టెంటుగా సేవలందిస్తున్న శ్రీ కురుం గురవయ్య అనా రోగ్యం తో మృతి చెందారు. వారి మృతికి కలెక్టర్ కే వెంకటరమణ, పుత్తూరు క్లస్టర్ ప్రాజెక్టు డైరెక్టర్ సివి శ్రీనివాస్ ప్రసాద్ సంతాపం తెలిపారు. ఉపాధి హామీ కూలీలు, అధికారులు, నాయకులు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచా లకులు, తోటి ఫీల్డ్ అసిస్టెంట్లు సంతాపం తెలిపారు.

షాకీరాలీకి సుధీర్ పరామర్శ

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : టీడీపీ మైనార్టీ విభాగం రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి షాకీరాలీని ఆదివారం ఆ పార్టీ శ్రీకాళహస్తి నియో జకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పరామర్శించారు. షాకీరాలీ ఇటీవల గుండె పోటుకు గురైన సంగతి తెలిసిందే. తిరుపతి స్విమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొంది ఆరోగ్యం కుదుట పడటంతో షాకీరాలీ రెండు రోజుల క్రితం శ్రీకాళహస్తి పట్టణంలోని ఆయన స్వగృహానికి వచ్చి విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి నేరుగా షాకీరాలీ ఇంటికి వెళ్లారు. ఆయన ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసు కున్నారు. షాకీరాలీ త్వరగా కోలుకోవాలని బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఈ సందర్భంగా కోరుకున్నారు.

మాజీ సర్పంచ్ కర్మక్రియల్లో మంత్రి సోదరులు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : వడమాల పేట మండల ఎస్‌బి ఆర్ పురం గ్రామ మాజీ సర్పంచ్ గుంట మడుగు సుదర్శన్ వర్మ రాజు ఇటీవల మృతి చెందారు. ఆదివారం నిర్వహించిన వర్మరాజు అంత్యక్రియల్లో రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక వ్యవహారాలు, యువజన క్రీడా శాఖ మంత్రి ఆర్‌కె రోజా సోదరులు వై రాం ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి వారు నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామ ర్శించారు. ఈ కార్యక్రమంలో వడమాల పేట వైసిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.